# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 29 అక్టోబర్ 2023 | పేజీలు:9






# రసవత్తరంగ నల్గొండ జిల్లా రాజకీయాలు




- పెరుగుతున్న జంపు జిలానిల సంఖ్య
- జిల్లాలో ఆరు స్థానాలకు అభ్యర్థులు ప్రకటించిన టీఆర్ఎస్
- ఐదు స్థానాలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ
- అభ్యర్థులను ప్రకటించడంలో వెనుకబడిన బిజెపి
- రోజురోజుకు జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయాలు

**నల్గొండ జిల్లాలో రాజకీయ వాతావరణం రోజు రోజుకు వేడుకుతూ ఉన్నది. జిల్లాలో జంపు జిలాని ల సంఖ్య కూడా పెరుగుతూ వస్తున్నది. బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి, కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి వలసలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నల్గొండ జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో నల్గొండ మునుగోడు నకిరేకల్ మిర్యాలగూడ నాగార్జునసాగర్ దేవరకొండ ఉన్నాయి. అందులో నకరేకల్ ఎస్సీలకు రిజర్వ్ చేయగా దేవరకొండ ఎస్టీలకు రిజర్వు చేశారు మిగతా నాలుగు స్థానాలు జనరల్ కేటగిరి కింద ఉన్నాయి. జిల్లాలోని ఈ ఆరు స్థానాల్లో పోటీ రసవతారంగా సాగుతున్నది.**

**నల్గొండ అక్టోబర్ 28( మనం ప్రతినిధి)**

**అని స్థానాలకు అభ్యర్థులు ప్రకటించిన బిఆర్ఎస్**

జిల్లాలోని ఆరు స్థానాలకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన అన్ని స్థానాలకు కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు. నల్గొండ నుండి కంచర్ల భూపాల్ రెడ్డి, మునుగోడు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నకిరేకల్ చిరుమర్తి లింగయ్య మిర్యాలగూడ నల్లబోతు భాస్కరరావు నాగార్జునసాగర్ నోముల భగత్, దేవరకొండ రవీంద్ర కుమార్ లను కెసిఆర్ ప్రకటించారు. జిల్లాలో సిట్టింగ్ లందరికి కూడా దాదాపుగా సీట్లను కేటాయించారు కేసీఆర్.

**మిర్యాలగూడ సీటును పెండింగ్లో పెట్టినా కాంగ్రెస్**

జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సి ఉండగా నల్గొండ నకిరేకల్ మునుగోడు, దేవరకొండ నాగార్జునసాగర్‌లకు అభ్యర్థుల ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. నల్గొండ నుండి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సీటు కేటాయించారు. నకరికల్ నుండి వేముల వీరేశము పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇటీవల బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వేముల వీరేశంకు నకిరేకల్ టికెట్ను కేటాయించారు. నాగార్జునసాగర్ నుండి మాజీ మంత్రి జానారెడ్డి

2లో..

## సమర శంకరావం సభ ఏర్పాట్లకు రంగం సిద్ధం

- ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యాటనరిత్య భద్రత కట్టుదిట్టం
- అడిషన్ ఎస్పీలు 5, డీఎస్పీలు 10, 42 సిఐ ఎస్సైలు
- 400 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు
- సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ రాహుల్ హెగ్డే



**తిరుమలగిరి అక్టోబర్ 28 మనం నూస్‌:** మండల కేంద్రంలో జరుగనున్న తుంగతుర్తి సమర శంకరావం సభకు ముఖ్యమంత్రి కేసిఆర్ రానున్న నేపథ్యంలో శనివారం సభ ఏర్పాట్లు, బందోబస్తును ఎస్పీ రాహుల్ హెగ్డే సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆదివారం మద్యాహ్నం 2 గం. లకు సభ స్థలికి ముఖ్యమంత్రి కేసిఆర్ చేరుకుంటున్న సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభ వద్ద భద్రత ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే స్వయంగా పరిశీలించారు. సిబ్బందికి సూచలను చేసి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా బాధ్యతతో విధులు నిర్వహించాలని తెలిపారు. అధనపు ఎస్పీలు 5గురు, డీఎస్పీలు 10, సిఐ, ఎస్సైలు 42 మంది, సిబ్బంది 400 మందితో బందోబస్తు నిర్వాహణలో ఉంటున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, సిఐ శివశంకర్, ఎస్సైలు ప్రసాద్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర బలగాల వసతిని పరిశీలించిన ఎస్పీ**

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో జిల్లాలో బందోబస్తు విధులు నిర్వహించడానికి పారామిలటరీ బలగాలకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో వసతి ఏర్పాట్లను శనివారం ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. పారామిలటరీ బలగాలకు సదుపాయాలలో ఏలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించాలని, కేంద్ర బలగాల అధికారులు, సిబ్బందితో తెలిపారు.

## రైతు ఫిర్యాదుతో ఎట్టకేలకు రైస్ మిల్లుల్లో తనిఖీలు..!

- తూకం తక్కువ వచ్చిన మిల్లు వివరాల గుట్టు విప్పని అధికారులు..!



**మిర్యాలగూడ అక్టోబర్ 28 (మనం న్యూస్) :** ప్రతి వ్యవసాయ సీజన్ లో వడ్ల కొనుగోలు ప్రారంభంలో ముందస్తుగా రైస్ మిల్లుల్లో, వే బ్రిడ్జిల్లో సాంకేతిక సమస్యలు ఏమైనా ఉన్నాయా, రైస్ మిల్లర్లే తక్కువ తూకం వచ్చేలా వే బ్రిడ్జ లను సెట్ చేస్తున్నారనేది తనిఖీలు చేపట్టాల్సిన తూనికల కొలతల శాఖ అధికారులు ధాన్యంతో మిల్లులకు చేరుకొని రైతులు నష్టపోయి చివరకు ఉన్నతాధికారుల దృష్టికి నేరుగా ఫిర్యాదు చేసే వరకు తూనికల కొలతల శాఖ స్థానిక సివిల్ సప్లై ఆఫీసర్లు మొక్కుబడి విధులకే పరిమితమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి పరిధి లోని ఓ మిల్లుకు తరలించిన ధాన్యం తూకంలో సుమారు నాలుగు క్వింటాళ్ల తేడా వచ్చిందని ఇటీవల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా శనివారం ఎట్టకేలకు తూనికల కొలతల శాఖ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా యాద్గార్ పల్లి పరిధిలోని సూర్య తేజ, సూర్య, శివతేజ, ఆర్ ఎస్ వీ రైస్ మిల్లులోని వే బ్రిడ్జ్ లను(కాంటాలను) తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. తనిఖీ చేపట్టిన రైస్ మిల్లుల్లో తూకంలో ఎలాంటి తేడాలు లేవన్నారు. ఇప్పటికే నల్గొండ మునుగోడు, చిట్యాల, నకిరెకల్ నిడమనూరులో తనిఖీలు చేశామన్నారు. వానకాలం ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు తనిఖీలు కొనసాగిస్తామన్నారు. ఏ రైస్ మిల్లులో ధాన్యంలో తూకం తక్కువ వచ్చిందన్న విషయమై అధికారులు ఆ మిల్లు వివరాల గుట్టును విప్పపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మిల్లర్లను కాపాడేందుకే ప్రయార్టీ..!**

రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన కాంటాల్లో తూకంలో తేడాలను గుర్తించి చర్యలను చేపట్టాల్సిన అధికారులు ప్రతి వ్యవసాయ సీజన్ లో మొక్కు

2లో..

## రైతు ఫిర్యాదుతో ఎట్టకేలకు రైస్ మిల్లుల్లో తనిఖీలు..!



(మొదటి పేజి తరువాయి)

బడిగా తనిఖీలు చేయడం, ఒక వేళ పై అధికారుల ఆదేశాల మేరకు తప్పని పరిస్థితుల్లో తనిఖీలు చేసిన రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన కాంటాల్లో తేడా లేదని తేలుస్తూ రైస్ మిల్లర్లను కాపాడేందుకే ప్రియార్టీ ఇస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లుల్లో ధాన్యం తూకంలో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. తనిఖీల్లో జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి రామకృష్ణ, సివిల్ సప్లై డిప్యూటీ తహాసీల్దార్ జావేద్, ఆర్ఐ సురేందర్ ఉన్నారు.

## నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 28, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేళ సమిపిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో బిజేపి పార్టీ గెలిస్తే బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తానన్ని ప్రకటించడం హర్షనియమని శనివారం మండల కేంద్రంలో బిజేపి పార్టీ నాయకులు మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజేపి పార్టీ జిల్లా కార్యదర్శి సూరపల్లి శివాజి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయాన్ని సూర్యపేట జిల్లాలో జరగిన బిజేపి భహిరంగ సభలో అమిత్‌షా నోట ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిజేపి పార్టీలో సామాన్యుడు కూడా ప్రధాని కావోచ్చని అయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరి గిరి, సంగిశేట్టి లక్ష్మినారాయణ, దాసోజు వెంకటాచారి, జక్కర్తి బిక్షం, ఏనుగు బుచ్చిరెడ్డి, గూడురు ఇంద్రసేనారెడ్డి, గుండు రాజు, గూడురు మంజునాథ్‌రెడ్డి, కట్కూరు శ్రీకాంత్, ఆశోక్, ఉడుగు నాగరాజు, చిలక వెంకటేశం, పాలకూర్ల లింగస్వామి, చిలువేరు శ్రీను, మారగోని సాయి, బొంగు మధు, సుర్గి లింగస్వామి, గుండు శ్రీను, సుర్వి శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.

## కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 28, మనం న్యూస్ :** కాంగ్రేస్ పార్టీ మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరును ప్రకటించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ శనివారం మండలంలోని గుజ్జ గ్రామంలో శుక్రవారం రాత్రి కాంగ్రేస్ పార్టీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి దిష్టి బొమ్మ దగ్దం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కష్ట సమయంలో కాంగ్రేస్ పార్టీ నాయకులను కాపాకుంటు వచ్చిన చలమల్ల కృష్ణరెడ్డి కాకుండా కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం ఆన్యాయమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చాడ శ్రీను, మల్లికార్జున్‌రెడ్డి, వెలిజాల వెంకటేశం, లక్ష్మణ్, చాపల సైదులు, సంజీవరెడ్డి, ముత్యాలు, రాజశేఖర్‌రెడ్డి, సాయి తదితరులున్నారు.

# రసవత్తరంగ నల్గొండ జిల్లా రాజకీయాలు

(మొదటి పేజి తరువాయి)

కుమారుడు కుందూరు జయ వీర్ రెడ్డికి టికెట్ను కేటాయించారు. దేవరకొండ నుండి మాజీ ఎమ్మెల్యే మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నేనా బాలునాయక్ టికెట్ను కేటాయించారు. మునుగోడు నుండి రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు టికెట్ను కేటాయించారు. గత సంవత్సరం ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు అప్పటినుండి ఆయన బిజెపి పార్టీ చేపట్టే కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల ఆయన ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తెల్లారి ఆయనకు మునుగోడు టికెట్ను అధిష్టానం కేటాయించింది. ఈ టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీకి చెందిన పాల్వాయి స్రవంతి, పున్న కైలాస్, చలమల్ల కృష్ణారెడ్డిలు నిరాశకు గురయ్యారు. జిల్లాలో ఒకే ఒక స్థానానికి ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అదే మిర్యాల గూడ నియోజకవర్గం. ఇస్తానాన్ని కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సిపిఎం కేటాయించాలని అంతర్గతంగా ఆలోచిస్తుంది.అది నిజమైతే సిపిఎంకు ఈ నియోజకవర్గ కేటాయిస్తే సిపిఎం నుండి జూలకంటి రంగారెడ్డి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు గతంలో ఆయన మిర్యాల గూడ నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. సిపిఎంకు మిర్యాలగూడ టికెట్ కేటాయిస్తే అక్కడ నుండి గ్రౌండ్ వర్క్ చేసుకున్న బత్తుల లక్ష్మారెడ్డి నిరాశకు గురి గాక తప్పదు.

**జిల్లాలో కొనసాగుతున్న జంపు జినాలీల పర్వం**

ఎన్నికల సీజన్ ప్రారంభం కావడంతో జిల్లాలో జంపు జిలానిలా సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతూ వస్తున్నది. కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్లోకి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి జంబు జిలానిలపర్వం కొనసాగుతూ వస్తున్నది. బిజెపి నుండి అవుట్ గోయింగ్ అధికంగా ఉంది కానీ ఇన్కమింగ్ ఇంతవరకు జిల్లాలో లేదు. బిజెపి పార్టీ ఇంతవరకు అభ్యర్థులు కూడా ప్రకటించలేదు కొన్ని నియోజకవర్గాల్లో ఎవరికి వారు నాయకులు తమకే టికెట్ వస్తుంది అనే ధీమాతో ప్రచారం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జంపు జిలనీల సంఖ్య కొనసాగుతూ వస్తున్నది. నల్గొండ నియోజకవర్గంలోని నల్గొండ మున్సిపాలిటీ లోని మున్సిపల్ వైస్ చైర్మన్ తో సహా ఏడుగురు కౌన్సిలర్లు ఇటీవల బీఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పర్తి మండల జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి తో సహా 8 మంది గ్రామాలకు చెందిన సర్పంచ్లు బి ఆర్ఎస్ ను విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్గొండ మున్సిపాలిటీలోని ఏకైక ఎం ఐ ఎం కౌన్సిలర్,బిజెపి పార్టీకి చెందిన ఒక కౌన్సిలర్ ఇటీవల ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు.

**ఫలించని హరీష్ రావు కేటీఆర్ల బుజ్జగింపులు**

జంపు జినాలీలు ఎక్కువగా బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లోనే లోకి అధికంగా వెళ్తున్నారు. రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నేతలు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు అధికంగా వలసబాట పట్టారు. వీరితో పాటు ఎంపీపీలు, జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు కూడా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వెళ్తున్నారు. వీరి ఆపడానికి రాష్ట్రస్థాయిలో మంత్రులు కేటీఆర్ హరీష్ రావులు సంప్రదింపులు జరిపిన వారు వినే పరిస్థితిలో లేరు. జిల్లాస్థాయిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ లు బుజ్జగిస్తున్న వినే పరిస్థితి లేదు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ప్రధాన అనుజరుడిగా ఉన్న తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి కూడా ఇటీవలే బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**తారా స్థాయికి చేరిన రాజకీయ పార్టీల ప్రచారాలు**

ఇటీవల వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. నల్గొండ జిల్లాలో సీఎం కేసీఆర్ శుక్రవారం మునుగోడులో భారీ బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. నీతో పాటు ఆయన ఇంకా ఐదు నియోజకవర్గాల్లో కూడా బహిరంగ సభలు నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ రెండో విడత బస్సుయాత్ర ఉమ్మడి జిల్లాలో ఉంటుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బిజెపి పార్టీ నాయకులు కూడా సీట్ల సర్దుబాటు అయిన తర్వాత జాతీయస్థాయి నాయకులను ప్రచారానికి జిల్లాకు రప్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

# బహుజన వాదాన్ని గెలిపించుకోవాలి: వట్టె జానయ్య యాదవ్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 28 మనం న్యూస్:** అగ్రకులాల ఆహంకారానికి చరమగీతం పాడి బహుజన వాదాన్ని గెలిపించుకుందామని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలువురు న్యాయవాదులు వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిఎస్పీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఇంకా ఎన్నాళ్లు దొరల ఎలుబడిలో ఉండాలని రాష్ట్రంలో 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసిలంతా ఏకమై అగ్రకులాల బనిసత్వాన్ని పారద్రోలాలని, వారి పాలనలో కాదు మన పాలనలోనే వారు ఉండాలే శాసనాధికారాలు చేజిక్కించుకోవాలన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బిసిలను వాడుకుని, పదవులు అడిన వెంటనే అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం కాదని, ఇకనైన



మేలుకోవాలన్నారు. అంనతరం న్యాయవాదులు మాట్లాడుతూ...... ఉన్నత వర్గాలకు చెందిన రెడ్లు, వెలమల వర్గాలే పోటిలో ఉంటున్నాయని, బిసి వాటను తెల్చకుండా ఉన్నత పదవులు వారు చేపట్టి చిన్న పదవులను కిందికులాలకు ఇస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వంలో బిసిలు, దళితులు ప్రాక్టిస్ చేస్తుంటే అవమానం చేసిన సందర్భాలు కొకొల్లలని వాపోయారు. అందుకే జానయ్య యాదవ్‌కు తమ మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఎస్పీ లోకి చేరారు. దీంతో పాటు మాజీ ఐఎస్ అధికారి ఆకునూరి మురళి, పట్టణానికి చెందిన పలువురు మేదావులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తంతెనపల్లి బిక్షమయ్య గౌడ్, బాణాల విజయ్‌కూమార్, మంద్ర మల్లయ్య, సుంకరబోయిన రాజు, అనిశెట్టి రేణుక, సతీష్, కిషోర్ అనిల్, కౌన్సిలర్ దరావత్ నీలాబాయిలింగా నాయక్, ఆవుల అంజయ్య, బీమపంగు రాజు, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**తిరుమలగిరి అక్టోబర్ 28 మనం న్యూస్:** మండల పరిధిలోని బండ్ల పల్లి గ్రామ పంచాయితీ ఆవాసం గ్రామం దుబ్బతండాలో బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా హస్తం పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై హస్తం పార్టీలో చేరారని చెప్పుకోచ్చారు. కండువ కప్పుకున్నవారిలో రవి నాయక్, హుస్సేన్, శ్రీను, వెంకన్న, బికోజీ, రాములు, మల్లేష్, రామచంద్రు, వీరన్న, మల్లేష్, నర్సింహ, సతీష్, శ్రీకాంత్, నరేష్, రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సోమనర్సయ్య, రవినాయక్, నాగరాజు, రాకేష్, రాజేష్, వెంకట్, యశ్వంత్, తరుణ్, తదితరులు పాల్గోన్నారు.

# అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి: నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 28 మనం న్యూస్:** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్రం సిద్ధించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయని, దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలిపిన ఘనత సిఎం కేసిఆర్ కు దక్కుతుందని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం గడపగడపకు బిఆర్ఎస్ మ్యానిఫెస్టో మూడవరోజు చేపట్టి కార్యక్రమానికి 26వ వార్డు కౌన్సిలర్ నిమ్మల స్రవంతితో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... సిఎం కేసిఆర్ సార థ్యంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్, మెడికల్ కళాశాలలు, కళ్యాణ లక్ష్మి,షాదిముభారక్, గృహలక్ష్మి, వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదల సాధికరతకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాలనలో విప్లవాత్మకమైన మార్పులను చేశారని, సూర్యాపేటలో ఇంటిగ్రటేడ్ మార్కెట్, మెడికల్ కళాశాల, ఎన్నో ఏళ్లనుండి రహదారిలో ట్రాఫిక్ సమస్యను రూపుమాపేందుకు రోడ్డు విస్తరణ పనులు, ముసి నీళ్లకు బదులుగా సాగర్‌నీటితో స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించారని, యువతకు ఉపాధికల్పించేందుకు టాస్క్ ఐటి హబ్‌ను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లగట్టు జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోడి సైదులు యాదవ్, తదితరులు పాల్గోన్నారు.

# ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు సెల్ఫీ పాయింట్స్‌: కలెక్టర్

**సూర్యాపేట అక్టోబర్ 28 మనం ప్రతినిధి:** జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు సెల్ఫీ పాయింట్స్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఓటు అవశ్యకతపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు 12 చోప్పున సెల్ఫీ పాయింట్స్ పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాలు, మండలాలలో ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో ఈ సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, తద్వారా ఓటు అవశ్యతపై ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు చాలా కీలకమైందని, అర్హతకలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి



సెల్ఫీ పాయింట్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

చేశారు. ఓటు అశ్యకతపై టిఎస్ఎస్ కళాబృంద సభ్యులచే కళా ప్రదర్శనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, నోడల్ అధికారి ఆశోక్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**ప్రజావాణి రద్దు**

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే ప్రజావాణిని ఎన్నికల సందర్భంగా, అధికారులు వారికి కేటాయించిన విధులలో నిమగ్నమై ఉన్నందున ఈ నెల 30 సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ప్రజలు తమ ఓటు హక్కుతో అవినీతి ప్రభుత్వాన్ని పారద్రోలాలి: మాజీ ఐఎఎస్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 28 మనం న్యూస్:** రాష్ట్రంలో త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని, అవినీతిపరులను, అక్రమదారులను పారద్రోలాలని మాజీ ఐఎఎస్, జాగో తెలంగాణ కన్వీనర్ ఆకునూరి మురళి తెలిపారు. జాగో తెలంగాణ చైతన్య యాత్ర రెండవ రోజు కార్యక్రమం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న నేపథ్యంలో పట్టణంలోని పలువురు మేదావులు, ప్రజలు, వామపక్ష నాయకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని మరోక సారి దోపిడి దారులకు అప్పగించవద్దని, జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తున్న వారిపై పోలీసుకేసులు పెట్టి భయందోళనకు గురి చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో



ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను చాలా చోట్ల విద్యార్థుల్లేక మూసి వేశారని, ఈ విషయంపై సిఎం కేసిఆర్‌కు సోయిలేకుండా పోయిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య, ఉపాధిని కల్పించే వారికే ఓటు వేసి గెలిపించాలని, ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసిన లొంగకుండా, భారతరాజ్యంగం మనకు కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. అటు కేంద్ర ప్రభుత్వం కొందిమంది కార్పోరేట్లకు కొమ్ముకాస్తు వారి ఆస్తులను పదిలంగా పెంచుకునే స్వచ్ఛను కల్పిస్తున్నారని, మోడీ పాలనలో దేశ అప్పు 100 లక్షల కోట్ల అప్పులయ్యాయని పేర్కోన్నారు. ఇకనైన ప్రజలంతా చైతన్యవంతమై తమ నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు వినాయకరెడ్డి, లక్ష్మి నారాయణ, గోవర్ధన్, జెవి చలపతిరావు, మండారి డేవిడ్ కూమార్, బాబు, వామ పక్ష నాయకులు పోలేబోయిన కిరణ్, గంట నాగయ్య, ప్రదీప్, వెంకన్న, భద్రయ్య, రమేష్, ఉమేష్, భరత్, ప్రవీణ్, ఆశోక్‌రెడ్డి పాల్గోన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

**– అభివృద్దిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు**

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్‌నగర్/గరిడేపల్లి,అక్టోబర్28,మనంన్యూస్:** ఎన్నికల తేది దగ్గర పడుతున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు వలసలు కడుతున్నారన్నారు. పట్టణంలోని 8వ వార్డు గోవిందపురం కాలనీ కాంగ్రెస్ పార్టీ చెందిన 50కుటుంబాలు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య ఆధ్వర్యంలో, 6వ వార్డుకు చెందిన పలువురు శీలం వెంకన్న, వేముల లక్ష్మణ్, రాము, నాయకులు ఉపేందర్, రామకష్ణ, కమల్, తులసీరామ్, సాయిచరణ్, నితిన్, అచ్యుత్, లోహిత్, యశ్వంత్, వినయ్, సాయికుమార్, నవీన్, శ్రీను, రవి, పండు, అరుణ్, అజయ్ శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహమీని నెరవేర్చానన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు





బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యద ర్శి అమర్, కౌన్సిలర్లు ములకలపల్లి రాంగోపి, అట్లూరి మంజులహరిబాబు, కుంట ఉపేంద్ర సైదులు, గిన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, కోళపాటి వెంకటేశ్వర్లు, ఇట్టిమల్ల మధు, రాజు, భాస్కర్, వీరబాబు, వెంకటేశ్వర్లు, జెక్కి భాస్కర్, రాము, దశరథ, శ్రీను, నాగరాజు, లక్ష్మీనర్సింహ, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో...** మండల పరిధిలోని గరిడేపల్లి, కీతవారిగూడెం, పొనుగోడు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 25మంది యువత శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారందరిని కుండువ కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



**సంస్దాన్ నారాయణపురం,అక్టొబర్ 28, మనం న్యూస్ :** మండలంలోని సర్వేల్ గ్రామంలోని కాంగ్రేస్ పార్టీకి చెందిన 10మంది కుటుంభాలు శనివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలతో ఇవ్వని హామిలను అమలు చేసి మునుగోడు నియోజక వర్గానికి రూ.570కోట్లతో అభివృద్ది చేపట్టినట్లు తెలిపారు.మునుగోడు నియోజక వర్గం మరింత అభింవృద్ది జరిగేందుకు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. మునుగోడు నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో బారీగా చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో నాగవారి గూడెంకు చెందిన గుత్త కృష్ణరెడ్డి, సర్వేల్ గ్రామానికి చెందిన కత్తుల గాలయ్య, కొలను మారయ్య, వీరమల్ల శ్రీకాంత్, పంది పర్వతమ్మ, పంది కృష్ణయ్య, బోయ ఏల్లయ్య, కత్తుల మల్లయ్య, వీరమల్ల సాయమ్మ, కొలను రాములమ్మలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కూసుకుంట్ల సత్తిరెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, వీరమల్ల వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, కుందారపు యాదయ్య,తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ 6గ్యారెంటీ పథకాలను ప్రచారం చేయాలి



**గరిడేపల్లి,అక్టోబర్28,మనంన్యూస్:** గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లచ్యతండా, రంగాపురం, వెలిదండ, కోనాయిగూడెం, గడ్డిపల్లి, మర్రికుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పోటి చేస్తున్నారని వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలను అన్ని గ్రామాల్లో ప్రతి గడపకు తెలియజేయాలన్నారు. ఈ కారయక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు సీతారాంరెడ్డి, గుండు రామాంజి, రంగనాథ్, కట్టకం రమేష్, కృష్ణప్రసాద్, చాంద్‌మీయా, సందీప్, పరమేష్, సైదిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**– బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కష్ణనాయక్ రాజీనామా**



**గరిడేపల్లి,అక్టోబర్28, మనంన్యూస్:** గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ కష్ణనాయక్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానికంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... గత కొంతకాలంగా మండలంలో జరుగుతున్న పరిణామాలు మమ్మలను తీవ్ర మనస్థాపానికి గురి చేశాయని పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. మేము ఏ పార్టీలో చేరేది తమ అనుచరులతో మాట్లాడి ప్రకటిస్తామన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

**– సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే. యాకూబ్**



**గరిడేపల్లి,అక్టోబర్28,మనంన్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే. యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2018ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా ప్రజలను మోసగించిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరారెడ్డి, హుస్సేన్, మంగమ్మ, సుమలత, సరోజనమ్మ, వెంకన్న, లక్ష్మమ్మ, భిక్షం, వీరస్వామి, ఉపేందర్, రాములమ్మ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో జరిగే ప్రజా అశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి



**తిరుమలగిరి, అక్టోబర్28(మనం న్యూస్):** తిరుమలగిరిలో ఆదివారం జరగబోయే ప్రజా అశీర్వాద సమర శంఖారావ సభకు విచ్చేయుచున్న కేసీఆర్ తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ పిలుపు మేరకు తుంగతుర్తి మండలం వివిధ గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ సమర శంఖారావ సభను విజయంతం చేయాలని కోరుతూ ఇటీవల కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గానుగబండ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, ఎంపీపీ గుండగాని కవితరాములు ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలెపాక పరమేష్, బీఆర్ఎస్ నాయకులు ఉండగానే శ్రీనురెడ్డి, శ్రీహరి వీరన్న, సూర్యప్రకాష్, వెంకన్న, ఆశలు చంద్రయ్య, సోమయ్య, ప్రవీణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి




అవగాహన కల్పిస్తున్న ఎస్పీ

**నడిగూడెం, అక్టోబర్28(మనం న్యూస్):** ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం నడిగూడెం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాల్లో ఎన్నికలను సజావుగా నిర్వహించుకోవాలని సమస్యాత్మకమైన గ్రామాలపైన ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామన్నారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు పోలీస్ సిబ్బంది చేత గౌరవ వందనం స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట డీఎస్పీ బి.ప్రకాష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పీవీ రాఘువులు, ఎస్ఐఎం ఏడుకొండలు, యేసే జగన్నాథం, రైటర్ ప్రసాద్,సిబ్బంది బాస్కర్ సక్రు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

**– 70లీటర్ల సారా, 1000లీటర్ల బెల్లంవాష్ స్వాధీనం**

**– 2ద్విచక్ర వాహానాలు స్వాధీనం, 10మంది వ్యక్తులపై కేసు నమోదు**

**హుజూర్‌నగర్,అక్టోబర్28,మనంన్యూస్:** నియోజకవర్గ పరిధిలోని మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాల్లో శనివారం హుజూర్‌నగర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించి పలు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 70లీటర్ల నాటుసారా, 1వేయి లీటర్ల బెల్లంవాష్, 2మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని



10మంది వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు 24లీటర్ల మద్యం, 33లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నారు. గరిడేపల్లి మండలంలో సారా అమ్ముతున్న కానుక అంజమ్మ నుండి 10లీటర్ల నాటుసారా, పాతతండాకు చెందిన భూక్య పాషా బక్కమంతులగూడెంకు నాటుసారాను మోటర్ సైకిల్‌పై సరఫరా చేస్తుండగా వాహానాన్ని సీజ్ 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. గారకుంట తండాకు చెందిన గుగులోత్ తులస్యా, బుల్లిలు మోటర్ సైకిళ్ పై గరిడేపల్లి 15లీటర్ల సారా తరలిస్తుండగా సీజ్ చేసి అరెస్టు చేశామన్నారు. మేళ్ళచెర్వులో సారా కాస్తుతున్న శివబాలాజీ తండాకు చెందిన నాగేశ్వర్‌రావు ఇంటి వద్ద 30లీటర్ల నాటుసారా, బెల్లంపానకం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, వెంకన్న, సిబ్బంది రవి, నాగరాజు, ధనుంజయ, నాగయ్య, నరేష్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**– ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**హుజూర్‌నగర్/గరిడేపల్లి,అక్టోబర్28,మనంన్యూస్:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్‌కమిటీ అధ్యక్షుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను నామినేషన్ డే కన్నా ముందుగా నవంబర్ 2తేది కన్నా ముందు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఈసీని కోరగా దానికి రాష్ట్రంలోని బీఆర్ఎస్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఎంపీ ప్రభుత్వ పథకాలను నిలిపి వేయాలని ఈసీని కోరినారని వక్రీకరించి అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 30రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని,హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 50వేల మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ప్రజలే ఓట్ల రూపంలో తగిన గుణపాఠం చెప్పుతారన్నారు. అనంతరం ఇందిర సెంటర్లో యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి యరగాని నాగన్న, టీపీసీసీ ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్, గల్లా వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కౌన్సిలర్లు తేజవత్ రాజానాయక్, అమరబోయిన సతీష్, నాయకులు జక్కుల మల్లయ్య, సైదామేస్త్రీ, వల్లపుదాసు కృష్ణ, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ముడెం గోపిరెడ్డి, సుంకరి శివరాం, వెలిదండ వీరారెడ్డి, బొల్లెద్దు జైలు, కోడి ఉపేందర్, కోల్లపూడి యోహాన్, వీర్లపాటి భాస్కర్, యడ్ల విజయ్, బెల్లంకొండ గుర్వయ్య, మేళ్ళచెర్వు ముక్కంటి, పాశం రామరాజు, జగన్, వీరబాబు, సైదులు, రాము, రవీందర్, వెంకన్న, వెంకట్‌ఱెడ్డి, సైదులు, సైదులునాయక్, బెంజిమెన్, రాములు, కోటయ్య, అంజిరెడ్డి, సావిత్రి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....** మండల పరిధిలోని కల్మలచెర్వు గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దిష్టిబొమ్మలను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి



మాట్లాడుతూ... ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలోని ఈసీకి తెలంగాణ ఎలక్షన్ నోటిపికేషన్ నవంబర్2 తేది వరకే కల్యాణలక్ష్మీ, రైతుబంధు, దళితబంధు, ఇవ్వాలని ఫిర్యాదు చేస్తే దానిని వక్రీకరించిన హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఎంపీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఖండించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఒక సైకో అని, అరాచక వాదని, ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఘర్షణ వాతావరణం తేవాలని చూస్తున్నాడని ఇవన్నీ కూడా ఓటమి భయంతో చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూలగుండ్ల విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల యోహాన్, త్రిపురం అంజిరెడ్డి, బచ్చలకూరి కృష్ణప్రసాద్, ప్రేమ్‌కుమార్, నాగేష్, అనిల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహారావు, బచ్చలకూరి మట్టయ్య, మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణరెడ్డి ,ఆదిరెడ్డి, సీపీఎం నాయకులు సుధాకర్ రెడ్డి, ముట్టయ్య, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై ఎన్నికల సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**తుంగతుర్తి, అక్టోబర్28(మనం న్యూస్):** ఈవీఎం యంత్రాల పనితీరుపై పిఓలు మరియు ఏపీవోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ తుంగతుర్తి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో 500మంది ప్రొసిడింగ్ ఆఫీసర్లకు అసిస్టెంట్ ఆఫీసర్లకు ఈవీఎంల పనితీరుపై నిర్వహించి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉద్యోగులు ఎన్నికలలో అప్రమత్తంగా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై ప్రొసిడింగ్ ఆఫీసర్లు పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముందస్తుగా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారు. మాక్ పోలింగ్ నిర్వహణ ఈవీఎం యంత్రాలు



బ్యాలెట్ కంట్రోల్ రూమ్ వివి ప్యాట్ల కనెక్షన్లు వాటి మరమ్మతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరెడ్డితో పాటు డిటీ హరిచంద్రప్రసాద్ మరియు వివిధ మండలాల తహసిల్దార్లు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ అవినీతి నియంతృత్వ పాలనను నిర్మూలించాలి

**– రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి**



**హుజూర్‌నగర్,అక్టోబర్28,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవినీతి నియంతృత్వ పాలనకు చరగీతం పాడాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేధిక ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజలను ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను తెలియజేస్తూ అధికారంలో ఉన్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా దోచుకుంటున్నాయో వివరిస్తూ చేపట్టిన జాగో తెలంగాణ బస్సు యాత్ర శనివారం హుజూర్‌నగర్‌కు చేరుకుంది. స్థానిక ఇందిరా చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి టీఎస్‌డిఎఫ్ కన్వీనర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ... నీళ్ళు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అవినీతి దోపిడి నిరంకుశ పాలనలో ప్రజలు అన్ని విధాలుగా దోపిడికి గురవుతూ నిరంకుశ పాలనలో మగ్గుతున్నారన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పథకాల పేరుతో ప్రజలకు బిచ్చం వేస్తూ కోట్లాది రూపాయల ధనాన్ని దోచుకుంటూ విదేశాల్లో పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేస్తున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హిందుత్వం పేరుతో క్రిస్టియన్, ముస్లీం, మైనార్టీ వర్గాల ప్రజలపై దాడులు చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమ ంలో ప్రొ. చలపతిరావు, లక్ష్మీనారాయణ, ఆల్‌టస్ జానయ్య, నైనాల గోవర్ధన్, ప్రొ. వినాయక్‌రెడ్డి, వక్కవంతుల కోటేశ్వర్ రావు, అంబటి నాగయ్య, బెల్లంకొండ హరి, కాకి అజయ్, నూకల చంద్ర, యడ్ల విజయ్, భిక్షం నాయక్, వేనేపల్లి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వీరాభిమాని సతీష్ జన్మదిన వేడుకలు



**నాగారం, అక్టోబర్28(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసీసీ అనుముల రేవంత్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి వీరాభిమాని నాగారం మండలం వర్ధమానుకోట వీరారెడ్డి ఆటో యూనియన్ ఆద్వర్యంలో నాగారం ఎక్స్‌రోడ్డులో శనివారం పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో యలమకంటి సోమయ్యగౌడ్, సుభాష్, పరుశరాములు, నరేష్, అనిల్, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్28(మనం న్యూస్):** తిరుమలగిరిలో ఆదివారం జరిగే కేసీరా ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను మూడోవ సారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆనంతరం వివిధ పార్టీలకు చెందిన సూరారపు గోపాల్, బౌరోజు సతీష్, సురారపు మహేష్, గాడిపల్లి వెంకటయ్య, సురారపు వీరస్వామిలు పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గంగాదరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్కు నాయక్, ఉపసర్పంచ్ కుంట్ల రేణుకగోవర్ధన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కడపు సైదులు, యూత్ మండల అధ్యక్షుడు కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



**మనం మోత్కూర్:** మోత్కూర్ మండలం ముసిపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి డి యాదయ్య, ఎంపీడీవో పి మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కే స్వప్న పరిశీలించారు అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలాధికారి డి యాదయ్య, మాట్లాడుతూ మండలంలోని కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభించి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చెయ్యాలని కోరారు మండలంలోని ఏఈవోలు ఏపిఎం సీసీలుఅందరి సహకారంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినారు ఇందులో ఏపిఎం ఏ ఈ ఓలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల పోరాట స్ఫూర్తితో గీత కార్మికులు హక్కులకై పోరాడాలి..!



**– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

**మిర్యాలగూడ అక్టోబర్ 28 (మనం న్యూస్):** కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో గీత కార్మికులు ఉద్యమించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని టిఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం 66 ఏళ్ల ఉత్సవాలు నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అధ్యక్షతన జరిగింది. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1957 అక్టోబర్ 19,20 తేదీలలో మొదటి రాష్ట్ర మహాసభ ఉమ్మడి రాష్ట్రంలో నేటి తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా గార్లలో జరిగిందన్నారు. బొమ్మగాని ధర్మబిక్షం, ఎస్ ఆర్ దాట్ల నాయకత్వంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి అనేక హక్కులు సాధించింది. వారి స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల ఉపాధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నేడు సంఘం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల కతీతంగా గీత కార్మికులను సమీకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. సోదర సంఘాలతో కలిసి ముందుకు పోతున్నామన్నారు. సంఘం ఈ కాలంలో ఎక్స్‌గ్రేషియా పెంపు వృత్తి పింఛన్, సభ్యత్వం, గుర్తింపు కార్డులు, వృత్తి పన్ను రద్దు, నీరా పాలసీ, తదితర డిమాండ్లు సాధించు కున్నామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు మాట్లాడుతూ నాడు సంఘం నాయకులు వేలం పాటల విధానా నికి వ్యతిరేకంగా పోరాడి సొసైటీలను ఏర్పాటు చేశారన్నారు, మహిఫూజ్ చట్టాన్ని రద్దు చేయించి చెట్టుపై హక్కు గీత కార్మికులకే కల్పించారన్నారు. వారి త్యాగం మరువలేనిది అన్నారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు గీత కార్మికులకు భూమి కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో వేములకొండ పుల్లయ్య, ఉప్పల గోపాల్, రాచకొండ వెంకట్ గౌడ్, మతాల లింగస్వామి, బొడ్డు లక్ష్మి, కొప్పు అంజయ్య, జేరిపోతుల ధనంజయ గౌడ్, బంగారయ్య, కాకునూరి బసమయ్య, చనగాని యాదగిరి, గునుగుంట్ల బుచ్చి రాములు, జాజుల అంజయ్య కట్ల కృష్ణయ్య, బెల్లంకొండ దుర్గయ్య, నర్సింగ్ సైదులు, యాదగిరి, వీరయ్య, కల్లు గీత కార్మిక టిసిఎస్టిఎస్పి సభ్యులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బుషిపాక అశోక్



**మనం మోత్కూర్:** మోత్కూర్ మండలం ముషిపట్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బుషిపక అశోక్, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి పైళ్ల నర్సిరెడ్డి, ఆధ్వర్యంలో బుషపాక అశోక్ కుటుంబ సమేతంగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు అనంతరం అశోక్ మట్లాడుతూ మొదటి నుండి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా మోసిన నాలాంటి వారికి గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముషిపట్ల గ్రామంలో సర్పంచ్ విజయ నర్సిరెడ్డి, ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి చాల అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కస్టపడతాను అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లు చిన్న రమేష్, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, బిలకంటి శివ శంకర్ ,బుషిపక రమేష్, నిమ్మల రమేష్, ఎర్రసానిపల్లి సందీప్ తొంట నరేష్ ,కోటపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కుర్మేడ్ సర్పంచ్ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్



**చింతపల్లి అక్టోబర్ 28 (మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియా గాంధీ నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబ పరిపాలన కొనసాగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## బిఆర్‌ఎస్‌లో చేరికలు

**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్28(మనం న్యూస్):**-మున్సిపల్ కేంద్రంలోని పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మహిళ అధ్యక్షురాలు ఎండి సుల్తానా మరియు కల్పి మంది మైనార్టీ మహిళలతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా తప్పుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సీత వెంకటేష్, టైం అండ్ డై అధ్యక్షులు తడక రమేష్, కోట్టం కరుణాకర్ రెడ్డి, అంకం పాండు, పెద్దల చంద్రశేఖర్, శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, పాలది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం,కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య సమక్షంలో చేరిక



**కోదాడ,అక్టోబర్ 28మనం న్యూస్:** కోదాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మునగాల మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామానికి చెందిన సిపిఎం మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కార్యాలయంలో గులాబి కండువా కప్పుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై 50 కుటుంబాలు మల్లన్న సమక్షంలో చేరడం జరిగింది రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన బిడ్డ మల్లన్న గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆగడాలను అరికట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు.గ్రామాలకు శ్రీరామ్ సాగర్ నీటి ద్వారా సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఆ పార్టీలకు రాజీనామా చేసి ఈరోజు టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నర్సింహుల గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగుల మీరా,కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్, సర్పంచ్ కొప్పు ప్రమీల,మంగయ్య, కోటేష్,ఉపేంద్ర, బాబు పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు సర్వం సిద్ధం:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,అక్టోబర్ 28మనం న్యూస్:** నేడు కోదాడ పట్టణంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభకు సర్వం సిద్ధం అయిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్రావు,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి సభాస్థలిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు జనం సిద్ధం అయ్యారు.జన జాతర కు సర్వం సిద్ధం ఆదివారం 12:00 గంటలకు సీఎం రానున్నారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు సీఎం సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి.దళిత బంధు కు,కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాలకు,అభివృద్ధికి అడ్డుపడ్డ ఎంపీ ఉత్తమ్ హైదరాబాదు,బెంగళూరుకు పరిమితమైన నాయకులు వాళ్లు అని అన్నారు.ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు ఏళ్ల కొద్దీ పాలించి కోదాడ ను అనాథగా మార్చారు సీఎం కేసీఆర్ ఆశీర్వదించి 2018లో టికెట్ ఇచ్చి గెలిపించిన నాటినుండి నేటి వరకు ప్రజల్లో ఉండి పనిచేస్తున్న 70 నుండి 80 వేల జనాభా సీఎం సభకు హాజరవుతారు అని తెలిపారు.

## 29న బుద్ధ వనములో బుద్ధ ధాతువుల ప్రతిష్టాపన



**నాగార్జునసాగర్, అక్టోబర్ 28 మనం న్యూస్** అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధ వనములో నేడు అనగా ఈనెల 29వ తేదీన ఆదివారం బుద్ధ ధాతువులను ప్రతిష్టాపన చేస్తున్నట్లుగా బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.. మయన్మార్ ప్రభుత్వం నుండి కంబోడియా సంఘ రాజుకు అందించబడిన బుద్ధుని మరియు అతని శిష్యుల 8 మంది పవిత్రమైన దాతువులను ఇండోనేషియా లో నిర్వహించిన బుద్ధపూజ మహోత్సవంలో గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్కు అందజేయబడ్డాయి. ఇంత పవిత్రమైన బుద్ధుని మరియు బుద్ధుని అనుచరులైన ఎనిమిది మంది దాతువులను ఇండోనేషియా నుండి తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం మహా స్తూపం లో ప్రతిష్టించనున్నారు. ఈ సందర్భంగా ఈనెల 29న ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక ఏర్పాట్లు చేస్తుంది. ఈ కార్యక్రమానికి పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి తో పాటు పర్యటక సంస్థ ముఖ్య అధికారులు, బౌద్ధ భిక్షువులు ,బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఉన్నారు.

## స్వేచ్ఛాయుత ఓటుకు కేంద్ర బలగాల భరోసా





**అడవిదేవులపల్లి, అక్టోబర్ 28,(మనం న్యూస్):** స్వేచ్ఛాయుత ఓటును వినియోగించుకోవడానికి కేంద్ర బలగలైన ITBP ఫోర్స్‌తో నల్గొండ జిల్లా అడవిదే వులపల్లి మండల పరిధిలోని సస్యత్మకగ్రామాలలో కవాతుతో ప్రజలకు భరోసా కల్పించి నారు.రాబోవు శాశనసభ ఎన్నికల సందర్భంగా శనివారం నాడు అడవిదేవులపల్లి మండల పరిదిలో గల సమస్యాత్మక గ్రామాలైన అడవిదేవుపల్లి, బాలేంపల్లి, చిట్యాల, ముల్కచర్ల, బంగారికుంట తండ లలో ప్రజలు దైర్యంగా వారి యొక్క ఓటు హక్కు వినియోగించుకునేలా ఆత్మస్థైర్యమ్ పెంపొందించెందుకు గాను కేంద్ర బలగాలు అయిన ITBP ఫోర్స్‌తో పాటు అడవిదేవులపల్లి మండల ఎస్. ఐ హరిబాబు పోలీస్ సిబ్బందితో కలిసి ఆయా గ్రామాలలో ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహిచినారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఇందుకు సాయుధ బలగాలు భరోసాగా ఉంటాయన్న సందేశాన్నిమండల ప్రజలకు ఇచ్చారు.

## టోల్ ప్లాజాలో బీబీనగర్ వాహనదారులకు ఉచిత ప్రవేశం కల్పించాలి

### – హెూలియా దాసరి సంగం రాష్ట్ర అధ్యక్షుడు టంటం జహంగీర్



**బీబీనగర్, అక్టోబర్28, (మనం న్యూస్) :** మండల కేంద్రం సమీపంలోనున్న గూడూరు టోల్ ప్లాజాలో బీబీనగర్ వాహనదారులకు ఆధార్ కార్డును పరిశీలించి ఉచితంగా అనుమతి కల్పించాలని టోల్ ప్లాజా అధికారులను హెూలియా దాసరి సంగం రాష్ట్ర అధ్యక్షుడు టంటం జహంగీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ నుండి గ్రామ ప్రజలు నిత్యవసర సరుకులు, కూరగాయలు, వైద్యం, పాఠశాలు, కాలేజీలు, శుభకార్యాలకు, వ్యక్తిగత అవసరాల గురించి అనునిత్యం భువనగిరికి వెళ్లి వస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో మార్గమధ్యంలో ఉన్న టోల్ గేట్ వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కావున స్థానిక గుర్తింపు కార్డు మీద ఉచితంగా వాహనాల ప్రవేశం కల్పించాలని లేదంటే భువనగిరి దాటిన తర్వాత టోల్ ప్లాజా ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను పరిష్కరించని యెడల గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా స్థానిక పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు స్పందించి టోల్ ప్లాజా అధికారులతో చర్చించి తమ సమస్య పరిష్కరించాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

### -బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, అక్టోబర్ 28,(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నకిరేకల్ పట్టణానికి చెందిన యువత స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పలు వార్డులలోనీ 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత అన్ని రంగాల్లో రాణించాలని,కేటీఆర్ ప్రతి జిల్లాలో ఐటి హబ్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పాత,కొత్త తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి నకిరేకల్ గడ్డ నుండి తనను ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం కేసీఆర్ కు బహుమానంగా పంపించే బాధ్యత యువతపై ఉందన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో పాలడుగు సంపత్,నర్సింగ్ మహేష్,వంటేపాక ప్రసాద్, సమ్మెట నాగరాజు, కందికంటి బాస్కర్, నల్లగొండ కళ్యాణ్, దైద ఆదిత్య, నల్లగొండ అరుణ్, జిల్లా అంజి బాబు, జావిధ్, అనిల్, శివ తదితరులు ఉన్నారు.

## బాలునాయక్ ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**చింతపల్లి అక్టోబర్ 28 (మనం న్యూస్):** ఎఐసీసీ దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా నేనావత్ బాలు నాయక్ నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లోకి శనివారం రావడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగురేకుల నాగభూషణ్, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాలునాయకు పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులోని కూడా మైసమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగరేకుల గోవర్ధన్, పూరే లక్ష్మణ్, అంగురేకుల గోపాల్, కార్యనిర్వాణ అధ్యక్షుడు గుండ్లపల్లి నర్సింహారెడ్డి, రామినీ నగేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు హరిలాల్ నాయక్, మాజీ ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్ గౌడ్, అంగిరేకుల జగదీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ బేగ్, మద్దెల కృష్ణ గౌడ్, కదారి జంగయ్య, ముడిగ మల్లేష్ రషీద్ ఇమ్రాన్ రహిమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వడకంటి శివ, శ్రీకాంత్ గౌడ్, రాజు గౌడ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్య దళారులపై చర్యలు తీసుకోవాలి



**గుండాల, అక్టోబర్, 28, మనం న్యూస్:**గుండాల, మండలంలోని సమీప గ్రామాలలో మధ్య దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా వే బ్రిడ్జిలు నిర్మించి అక్రమంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని వారిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మద్యపురం రాజు డిమాండ్ చేశారు శనివారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దళారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తూ బస్తాకు రెండు కిలోలు కోతలు తీస్తున్నారని ఆరోపించారు రేటు ఇవ్వకుండా నగదు చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో పోతనబోయిన సత్యనారాయణ ఎండి ఖలీల్ బాలయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..!

**– బీఆర్ఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ దినేష్ ఆధ్వర్యంలో 250 మందికి పైగా బీఆర్ఎస్ గూటికి..!**



**మిర్యాలగూడ అక్టోబర్ 28 (మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి చేరుతున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. శనివారం మిర్యాలగూడ బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ల దినేష్ అధ్వర్యంలో జేజాల తులసి కుమార్, రవికుమార్, దైద సన్నీ, పోతేపాక సాయి సహకారంతో అయా పార్టీలకు చెందిన సుమారు 250 మందికి పైగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. అనంతరం యూత్ వైస్ ప్రెసిడెంట్ దినేష్ మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, యువనేత సిద్దార్థతో పాటు చైతన్య లు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. పార్టీలో చేరిన యువత ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ భాస్కరరావును 70 వేల మెజారిటీ తగ్గకుండా మూడోసారి విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. నా మీద నమ్మకముంచి నాతో నడిచే ప్రతి ఒక్కరికి నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు తోడుగా ఉంటానని భరోసానిచ్చారు. ఎలాంటి సమస్యలు ఎదురైన వారికి భరోసాగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిధార్థ, నల్లమోతు చైతన్య, బిఆర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మోసిన్ అలీ, సాధినేని శ్రీనివాసరావు, సైది రెడ్డి, ఉదయ్ భాస్కర్ తదితరులున్నారు.

# పజ్జూర్‌లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం



**నల్గొండ- అక్టోబర్ 28 (మనం న్యూస్):** తిప్పర్తి మండలంలో పజ్జూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ మండల సీనియర్ నాయకులు పాదూరి శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీ పథకాలను ప్రజలకు వివరిస్తూ, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కోమటి రెడ్డి వెంకటరెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించడం జరుగుతుంది... గ్రామంలోనే గడపగడప ప్రచారంలో భాగంగా గ్రామస్తులు కార్యకర్తలతో కలిసి కోమటిరెడ్డి పాటలతో నృత్యం చేసుకుంటూ ప్రచారం కొనసాగింది అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్లుగా టిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు సంక్షేమ పథకాలు దూరమయ్యారు. పథకాలన్నీ పార్టీ టిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చి అర్హులైన పేదలకు అన్యాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ... కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదల బతుకులు మారుతాయి. రైతులు పేద ప్రజలు నిరుద్యోగుల జీవితాల లో వెలుగులు నిండాలంటే మనమంతా కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. గడిచిన ఐదు సంవత్సరాలలో మనకు ఎమ్మెల్యే లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాం..ఐదు సంవత్సరాలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా లేని లోటు స్పష్టంగా కనిపించింది. కాబట్టి ఈ నెల రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులం, కార్యకర్తలమంతా కష్టపడి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త నాయకునికి గుర్తింపు ఉంటుంది. మిమ్మల్ని కడుపులో పెట్టుకుని చూస్కునే బాధ్యత మాది...ఈ విషయంలో మీకు హామీ ఇస్తున్నాం.నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. మండల నాయకులు కోన వెంకన్న. సతీష్ రెడ్డి. గూడూరు వెంకటరెడ్డి. బొల్లెద్దు అంబేద్కర్. ఆదిమూలం ప్రశాంత్. సురేష్. దొంతినేని నాగేశ్వరరావు. మాతంగి శోభన్ జంజరాల సైదులు. శ్రీనివాస్. జంజిరాల వెంకటమ్మ. రేణుక. పల్లె ధనమ్మ. పద్మ, నాగరాజు .లక్ష్మణ్. వెంకన్న .లింగయ్య. వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గుర్రం బిక్షమయ్య



**చండూర్ అక్టోబర్ 28( మనం న్యూస్)** పట్టణ పద్మశాలి అధ్యక్షుడిగా చండూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన గుర్రం బిక్షమయ్య శ్రీ మార్కండేయ ఆలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పద్మశాలీలు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా నియామకం చేయడం పట్ల మరింత బాధ్యత పెరిగింది అన్నారు. పద్మశాలీల సంక్షేమం కోసం తన వంతు కృషిచేస్తానన్నారు. గౌరవ అధ్యక్షులుగా పులిపాటి ప్రసన్న, ఉపాధ్యక్షులుగా జూలూరు ఆంజనేయులు, పున్న ధర్మేందర్, గంజి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గంజి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కర్నాటి మార్కండేయ చెరుపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శిగా చిట్టిపూలు వెంకటేశం, కోశాధికారిగా చిలుకూరి రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులుగా కోమటి వీరేశం," రావిరాల ఓంకారం,శ్రీనివాస్, ఏలే సుధాకర్, చెరిపెల్లి రమేష్, కర్నాటి శ్రీనివాసులు, రాపోలు సత్తయ్య, చెరుపల్లి కృష్ణయ్య, తిరందాసు గోపాల్, ఆనంద వీరేశం, కలిమికుండా మహేష్ లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. రాపోలు నారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయాల ట్రస్ట్ కమిటీ చైర్మన్ కోమటి వీరేశం, దేవాలయాల కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం,చిలుకూరి రాధిక శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ జూలూరు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కలిమికుండా పారిజాత జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ బీభత్సం 90 గొర్రెల మృతి

**-తృటిలో తప్పిన పెను ప్రమాదం**



**నాగార్జునసాగర్ అక్టోబర్ 28 మనం న్యూస్:** వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ 90 గొర్రెల మృతికి కారణమైంది. వివరాల్లోకి వెళితే ఘటనాస్థలిలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు తెలిపిన సమాచారం ప్రకారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జునసాగర్ దయ్యాలగండి మూలమలుపు వద్ద శనివారం టిప్పర్ బీభత్సం సృష్టించింది. అతి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ మొదట ఆగి ఉన్న కారును , ఆ తరువాత అంబులెన్స్ ను ఢీకొట్టింది వెంటనే అదుపుతప్పి వేగంగా గొర్రెల మందపైకి దూసుకెళ్లి, ఆ తరువాత ఎదురుగా వస్తున్న మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఢీకొని టిప్పర్ ఆగిపోయింది. ఇలా హఠాత్తు గా జరిగిన ఊహించని ఘటనతో ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదంలో 90 గొర్రెలు అక్కడి కక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో తాము ఆర్థికంగా చాలా నష్టపోయామని తమకు న్యాయం చేయాలని గొర్రెల కాపారులు ఆందోళన చేస్తున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అధికవేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# చిట్యాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన చిరుమర్తి లింగయ్య





**చిట్యాల, అక్టోబర్ 28(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించిన నకిరేకల్ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య. పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, గుత్తా అమిత్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ, చిట్యాల పట్టణంలో తాను చేసిన అభివృద్ధి పనులే తనని గెలిపిస్తాయని, ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి, సహాయ సహకారాలతో చిట్యాల పట్నానికి కావలసిన కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి, చిట్యాల పట్టణంలో స్మశాన వాటికను, డ్రైనేజీలను, సిసి రోడ్లను, ఇలా ఎన్నో అభివృద్ధి పనులను చేయడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మండల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు .

# గడపగడపకు పైళ్ళ ప్రచారం



**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్28(మనం న్యూస్):-** మున్సిపల్ కేంద్రంలో పలు వార్డులలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వంద సీట్లకు పైగా మెజార్టీ వస్తుందని కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలందరూ మళ్ళీ కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మోసాపూరితమైన వాగ్దానాలను ప్రజలు అందరూ విస్మరిస్తున్నారని భువనగిరి నియోజకవర్గని బీఆర్ఎస్ కు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు గిఫ్ట్ ఇవ్వాలని ఓటర్లకు తెలియజేయడం జరిగింది.

# నరసింహా,సాగర్ రెడ్డిలకు ఘనంగా సన్మానం



**చండూర్ అక్టోబర్ 28 (మనంన్యూస్)** తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గండూరి నరసింహ ముదిరాజ్, కాంగ్రెస్ సేవాదళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా నియ మితులైన మేకల సాగర్‌రెడ్డిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, మాజీ ఎంపీటీసీ నేర్లకంటి రవికుమార్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పన్నాల లింగయ్య యాదవ్, INTUC మునుగోడు నియోజకవ ర్గం ఉపాధ్యక్షులు ఎండీరఫీ, కట్టఅంజ య్య బొమ్మరబోయిన వెంకటేశం, బిసి సెల్ మండల అధ్యక్షులు బుర్కల దశరథ,సోము లింగస్వామి, శ్రీహరిపాల్గొన్నారు.